నీతి ఆయోగ్ లక్ష్యాలను వంద శాతం సాధించాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

మహాముత్తారం, జూలై 5 : నీతి ఆయోగ్ మండలానికి కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మహాముత్తారం మండలాన్ని నీతి ఆయోగ్ అస్పిరేషన్ బ్లాక్‌గా ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం మండలంలో సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యాన వన శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పరిశీలించారు. అనంతరం ఉదయశ్రీ మహిళా సంఘం విద్యార్థులు యూనిఫామ్స్ కుట్టు పనులను పరిశీలించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి కేజీబీవీ పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను తనిఖీ చేశారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ నేలపై కూర్చొని భోజనం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా చేపట్టే పనులు నూరు శాతం సాధించాలని అధికారులకు ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఎన్నోవేషన్ కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి నూరు శాతం రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేయాలని సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్యులకు సూచించారు. యాస్పి రేషనల్ ఫెలో గాయత్రి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, సీడీపీవో శామ్యూల్, డీఆర్డీవో నరేశ్, డీఎంహెచ్‌వో మధుసూదన్, డీపీ వో నారాయణరావు, డీఈవో రాజేందర్, సంక్షేమాధికారి అవంతిక, తహసీల్దార్ శ్రీనివాసరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

మంగపేట, జూలై 5 : వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని డీఎంహెచ్‌వో అప్పయ్య అన్నారు. శుక్రవారం ఆయన మంగపేట పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు వైశాలి, స్వప్నితకు పలు సూచనలు చేశారు. ఓపీ, ఐపీ సేవలతో పాటు పీహెచ్‌సీ పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు జాగ్రత్తలు వివరించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించేలా గ్రామీణుల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి

భూపాలపల్లి డీఈవో రాజేందర్

విద్యార్థిని అక్షిత, తల్లిదండ్రులతో డీఈవో రాజేందర్

భూపాలపల్లి రూరల్, జూలై 5 : తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాని డీఈవో రాజేందర్ అన్నారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన సందర్భంగా శుక్రవారం హెచ్ఎం అనిత అధ్యక్షత విద్యార్థిని అక్షిత, తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించగా డీఈవో హాజరై అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు దీటుగా నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామన్నారు. ఉన్నిరుపేద విద్యార్థిని అక్షిత చదువుకు ఆటంకం కలుగకుడా ఉపాధ్యాయులు రూ.10 వేలు అందజేయడం అభినందనీయమన్నారు. ఏఎంవో లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం సుభాకర్‌రెడ్డి, దేవదాసు, జయప్రకాశ్, శంకర్‌రావు, శంకర్‌రావు, వెంకటేశ్వర్లు, వంశీరెడ్డి, వాసుదేవ్, నవనీత్‌కుమార్, అరుణ పాల్గొన్నారు.

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

చిట్యాల(మొగుళ్లపల్లి), జూలై 5 : మద్యానికి బానిసై వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన వేశాల రాజు(41) కొంతకాలంగా మద్యానికి బానిసై కుటుంబ సభ్యులతో తరచూ గొడవ పడుతుండేవాడు. గురువారం తెల్లవారుజామునే మద్యం తాగి ఇంటికి రాగా భార్య మందలించింది. దీంతో మనస్తాపానికి గురై వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు జమ్మికుంట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు చెప్పారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, KUNDURU RAMESH REDDY S/o CHENNA REDDY Age: 49 yrs, Occu: Agriculture, on behalf of my minor daughter KUNDURU LAXMI (New Name), previously called KUNDURU SRILAXMI (Old Name), age: 17 yrs (minor), R/o H.No. 2-219/1, Nehru Nagar, Madikonda, Kazipet, Warangal Dist-506142. T.S. India and solemnly declare.

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఉరేసుకొని మరొకరు..

గణపురం, జూలై 5 : భార్యాభర్తల గొడవతో మనస్తాపానికి గురైన భర్త ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై మచ్చ సాంబమూర్తి కథనం ప్రకారం.. రేగొండ మండలం రావులపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన శ్రీధర్ (26)కు రెండేళ్ల క్రితం ముత్తారం మండలం నిమ్మగూడేనికి చెందిన కల్యాణితో ప్రేమ వివాహమైంది. వారికి ఒక పాప ఉంది. వృత్తి రీత్యా జేసీబీ డ్రైవరైన శ్రీధర్ కుటుంబంతో కలిసి మండలంలోని కర్కపల్లి గ్రామంలో ఉంటున్నాడు. కాగా, గురువారం రాత్రి భార్యా భర్తలు చిన్న విషయంలో గొడవపడ్డారు. దీంతో మనస్తాపం చెందిన శ్రీధర్ ఇంటి దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. మృతుడి తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

పురుగుల మందు తాగి వృద్ధుడు ..

మహదేవపూర్, జూలై 5 : మండలానికి చెందిన ఓ వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సుంకరి లక్ష్మీనారాయణ(67) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తరచూ కుటుంబ కలహాలతో భార్య అమృత పుట్టింటికి వెళ్లింది. ఇవన్నీ మనసులో పెట్టుకున్న లక్ష్మీనారాయణ మనస్తాపానికి గురై శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో పురుగుల మందు తాగి మృతి చెందాడు. మృతుడి కుమారుడు వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎక్కడికక్కడే అర్ధరాత్రి అరెస్టులు

- హైదరాబాద్ తరలకుండా అడ్డుకున్న పోలీసులు
- ముందస్తు అదుపులోకి పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు
- సొంత పూచీకత్తుపై విడుదల

నిరుద్యోగులు తలపెట్టిన టీజీపీఎస్సీ ముట్టడిని భగ్నం చేసేం దుకు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల వ్యాప్తంగా పలువురు బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ, ఏబీవీపీ, బీజేవైఎం, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

తాడ్వాయి పోలీస్‌స్టేషనలో బీఆర్ఎస్ నాయకులు

మహదేవపూర్: పోలీసుల అదుపులో విద్యార్థి సంఘాల నాయకులు

జయశంకర్ భూపాలపల్లి. జులై 5 (నమస్తే తెలంగాణ)/ చిట్యాల/కాళేశ్వరం/గణపురం/టేకుమట/మహదేవపూర్/ వెంకటాపూర్/తాడ్వాయి/ములుగురూరల్: నిరుద్యోగులు తలపెట్టిన టీజీపీఎస్సీ ముట్టడిని భగ్నం చేసేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేశారు. బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ, ఏబీవీపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలను పథకం ప్రకారం.. గురువారం అర్ధరాత్రి ఇండ్లలోకి వెళ్లి అరెస్టు చేశారు. తెల్లవారేసరికి ఆయా పార్టీలు, విద్యార్థి సంఘం నేతలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. చిట్యాలలో బీజేపీ ప్రాంత సమితి సభ్యులు వేల్పుల రాజ్‌కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శశితో పాటు ఏడుగురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. గణపురంలో బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేశ్, మండలాధ్యక్షుడు భాస్కర్, మహదేవ్‌పూర్‌లో ఐదుగురు ఏబీవీపీ నేతలను, కాటారంలో బీఆర్ఎస్ నాయకులు ఉప్పు సంతోశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, మల్హార్‌లో బీజేవైఎం అధ్యక్షుడు మహేందర్, మరో ఇద్దరు, టేకుమట్లలో ఐదుగురు బీజేవైఎం నేతలు, రేగొండలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి భగవాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ములుగులో బీఆర్ఎస్, బీజెవైఎం నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. వారిలో బీఆర్ఎస్‌కు చెందిన మహేశ్, రాహుల్‌నాయక్, బీజెవైఎం నాయకులు రమేశ్, నాగరాజు, హరీశ్‌ను స్టేషన్‌కు తరలించి మధ్యాహ్నం విడిచిపెట్టారు. తాడ్వాయిలో బీఆర్ఎస్, బీజేవైఎం నాయకులను అరెస్టులో చేశారు. మేడారంలో బీజేవైఎం, తాడ్వాయిలో బీఆర్ఎస్ నాయకులను స్టేషన్‌లో నిర్బంధించారు. వెంకటాపూర్ మండలంలో అక్రమ అరెస్టులతో నిరోద్యుగుల ఉద్యమాన్ని ఆపలేరని బీఆర్ఎస్ యూత్ నాయకులు అంతటి రాము, ముడిగే రాజకుమార్ అన్నారు.

గణపురం : పోలీసుల అదుపులో బీజేవైఎం నేత మహేశ్

రాము, ముడిగే రాజుకుమార్‌ను అరెస్టు చేశారు. బీజేపీ నాయకులను ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు. మహదేవపూర్ మండలంలోని పలువురు విద్యార్థి సంఘాల నాయకులను, బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఏవీబీపీ నాయకులు గోగుల కృష్ణ, పేట సాయి, బీజేపీ మండలాధ్యక్షుడు ఆకుల శ్రీధర్, బీజేపీ మండల నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ ఉన్నారు. టేకుమట్లలో బీఆర్ఎస్, బీజేపీ, బీజేవైఎం నాయకులను పోసులు ముందస్తుగా అరెస్ట్ చేసి, స్టేషన్‌కు తరలించారు. వారిలో ఎం వెంకటేశ్ బీఆర్ఎస్, నాగరాజు బీజేపీ, అరుణ్, సిద్దు, మహేందర్ బీజేవైఎం ఉన్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. గణపురంలో స్థానిక ఎస్ఐ సాంబమూర్తి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బీజేవైఎం కళాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మహేశ్, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు భాస్కర్, రజాక్‌ను ముందస్తు అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మహేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్, బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఓగేశ్, రమేశ్, రవి, చంద్రయ్య, మహేశ్, బీజేపీ నాయకులు శ్రీకాంత్, దేవయ్య, కిషన్ ఉన్నారు. చిట్యాలలో అరెస్ట్ చేసిన వారిలో ఏబీవీపీ ప్రాంత కార్య సమితి సభ్యుడు రాజ్‌కుమార్, బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు శశి, మండలాధ్యక్షుడు ఎం శ్రీకాంత్, విద్యార్థి సంఘం నాయకులు మనికుమార్, రాజేశ్, కిశోర్, శ్రావణ్ ఉన్నారు. టీజీపీఎస్సీ వద్ద శాంతియుత నిరసన తెలిపేందుకు వెళ్తున్న విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి, నిర్బంధించడం హేయమైన చర్య అని పలువురు అన్నారు.

వరదలపై అప్రమత్తంగా ఉండాలి

ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర

మంగపేట : మాట్లాడుతున్న కలెక్టర్

మంగపేట, జూలై 5 : వరదలు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. తహసీల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన అధికారులకు పరిపాలనా పరమైన సూచనలు చేశారు. ముందుగా మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో గోదావరి ముంపు, ఇతర లోతట్టు ప్రదేశాల్లో ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గోదావరి బ్యాక్ వాటర్ కమ్మడం, వాగులు పొంగి ప్రవహించిన సమయాల్లో ముంపు బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన మౌలిక వసతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. గర్భిణులు, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎలాంటి ప్రాణహాని లేకుండా సమయస్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా వెంటనే ఫాగింగ్ చేయించాలన్నారు. వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలని, సీజనల్ వ్యాధులు ప్రభలిన గ్రామాల్లోకి వెళ్లి అవసరమైన వైద్యం అందించాలన్నారు. ప్రతి అధికారి, ఉద్యోగి సమయ పాలన పాటిస్తూ ప్రజల నుంచి వచ్చిన ఆఫ్‌లైన్, ఆన్‌లైన్, వాట్సప్ దరఖాస్తులను స్వీకరించిన వచ్చిన తేదీ, పరిష్కారమైన తేదీలు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భవనాలు వినియోగంలో లేకున్నా, అసంపూర్తి నిర్మాణాలున్నా వాటిని గుర్తించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. అంతకుముందు ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న ఆర్టీసీ బస్టాండ్ నిర్మిచబోయే స్థలాన్ని పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇక్కడ అడ్డంగా ఉన్న మూడు విద్యుత్ స్తంభాలను మార్చాలని ఆ శాఖ అధికారులను సూచించారు. మల్లూరు ఆలయాన్ని కలెక్టర్ సందర్శించి పూజలు చేశారు. సమావేశంలో మండ ల ప్రత్యేకాధికారి తుల రవి, ఆర్టీసీ ఈఈ భాస్కర్, వరంగల్-2డిపో మేనేజర్ సురేశ్, తహసీల్దార్ వీరస్వామి, ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఏవో చేరాలు, ఏఈలు ప్రశాంత్‌రెడ్డి, వాసుదేవ రెడ్డి, ఎంపీవో మమత పాల్గొన్నారు.

బస్ డిపో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ఏటూరునాగారం : ఏటూరునాగారంలో బస్ డిపో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ దివాకర ఆర్టీసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంలో బస్ డిపో కోసం కేటాయించిన స్థలాన్ని ఆయన శుక్రవారం ఆర్టీసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం గతంలో కేటాయించిన స్థల వివరాలను సేకరించారు. డిపో నిర్మాణానికి కావాల్సిన డీజిల్ బంక్, వాహనాల సర్వీసింగ్ షెడ్, సీసీ రోడ్డు, తదితర వాటికి సంబంధించి డిజైనింగ్ నమూనా ప్రతిపాదనను సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆర్టీసీ ఈఈ భాస్కర్, డీఎం సురేశ్, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, కంట్రోలర్ శంకర్ ఉన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలి : కలెక్టర్

భూపాలపల్లి రూరల్, జూలై 5 : వనమహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వన మహోత్సవంపై అటవీ, పంచాయతీరాజ్, పోలీస్, విద్య, ఆబ్కారీ, హార్టికల్చర్, వ్యవసాయ, ఇరిగేషన్ మైనింగ్, మున్సిపల్, సింగరేణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 26 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని, జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారుల వెంట ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. రహదారుల వెంట మొక్కలు నాటేటప్పుడు సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేసి, వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్లాంటేషన్ చేయగానే జియో ట్యాగింగ్ చేయడంతో పాటు టీజీఎఫ్ ఎంఐఎస్ పోర్టలో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో వసంత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో నరేశ్, డీపీవో నారాయణరావు, ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డీఎస్పీ నారాయణ పాల్గొన్నారు.

జడ్పీ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

భూపాలపల్లి రూరల్, జూలై 5: జయశంకర్ భూపాలపల్లి జడ్పీ వైస్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి పదవీకాలం ముగియడంతో శుక్రవారం కలెక్టర్ రాహుల్‌శర్మ జడ్పీ ప్రత్యేకాధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో పనిచేస్తున్న ఎంపీడీవోల సీనియారిటీ జాబితా అందజేయాలని ఈ సందర్భంగా జడ్పీ సీఈవో విజయలక్ష్మిని సూచించారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

భూపాలపల్లి రూరల్, జూలై 5 : భూపాలపల్లి పట్టణంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఇటీవలే మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాసింపల్లి గ్రామంలో వట్టేపల్లి రాజయ్య, రాంనగర్ కాలనీలో బండారి పోషయ్య, మిడిదొడ్డి ప్రేమ కుటుంబాలను కలిసి మృతికి గల వివరాలు తెలుసుకున్నారు. 2వ వార్డు కౌన్సిలర్ ఆకుదారి రాయమల్లు ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందగా ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొత్త హరిబాబు, కౌన్సిలర్లు ఉన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలని గుడిసెవాసుల ధర్నా

వాజేడు, జూలై 5 : తాము నివాసముంటున్న చోట విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గుడిసెవాసులు సీపీఎం నాయకులతో కలిసి సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. మండలంలోని మండపాక వద్ద ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్నామన్నారు. ధర్నా అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వారు వినతి పత్రం ఇచ్చారు. గుగ్లిళ్ల దేవయ్య, బచ్చల కృష్ణబాబు, తోలెం ముత్తయ్య, సురేశ్, సమ్మక్క, యశోద, సోనియా, రాణి, సీత పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రీషియన్‌కు తీవ్ర గాయాలు

గణపురం, జూలై 5: మండలంలోని లక్ష్మీరెడ్డిపల్లికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ రెడ్డి రాజిరెడ్డికి విద్యుత్ షాక్‌తో కరెంటు స్తంభం పైనుంచి పడి గాయాలయ్యాయి. శుక్రవారం కరెంట్ స్తంభంపైకి ఎక్కి పని చేస్తుండగా షాక్‌కు గురయ్యాడు. దీంతో ఎడమకాలు, రెండు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను భూపాలపల్లి వంద పడకల దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు.

వాజేడు, వెంకటాపూర్‌లో భారీవర్షం

వాజేడు, జూలై 5 : వాజేడు, వెంకటాపూర్ మండలాల్లో శుక్రవారం భారీగా వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కుంటలు, చెరువుల్లోకి వరద నీరు వస్తుండంతో రైతులు నార్లువేస్తుందుకు సమాయత్తమవుతున్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

ఏటూరునాగారం, జూలై 5 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అడిషనల్ పీసీసీఎఫ్ రామలింగం కోరారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో వనమహోత్సవం సందర్భంగా శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ వృక్ష సంపద లేక పోవడంలో సరైన సమయంలో వర్షాలు పడడంలేదని దీంతో పంటలు సమృద్ధిగా పండడం లేదన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా తీసుకుని ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఐటీడీఏ ఏవో దామోదర్‌స్వామి, ఎఫ్ఆర్‌వోలు అబ్దుల్ రెహమాన్, బాలరాజు, ఈజీఎస్ ఏపీవో చరణ్‌రాజ్ పాల్గొన్నారు.

ఎంపీటీసీని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

వెంకటాపూర్, జూలై 5 : వెంకటాపూర్ ఎంపీటీసీ-2 పోశాల అనితా వీరమల్లు పదవీ కాలం పూర్తయిన సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనిత మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సొంత నిధులతో గ్రామంలో రెండు బోర్లు ఏర్పాటు చేశానని, రూ.పది లక్షలతో సీసీ రోడ్లు, గ్రామంలోని ప్రతి వాడకు ఎల్ఈడీ లైట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భద్రయ్య పాల్గొన్నారు.

ఏడు మండలాలకు ప్రత్యేక అధికారుల నియామకం

ములుగు, జూలై 5 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లాలోని తొమ్మిది మండలాలకు గాను ఏడు మండలాలకు కలెక్టర్ టీఎస్ దివాకర ప్రత్యేక అధికారులను నియమించింది. ములుగు మండలానికి డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, వెంకటాపూర్ అదనపు డీఆర్‌డీవో బాలస్వామి, ఏటూరునాగారం పౌర సరఫరాల శాఖ డీఎం రాంపతి, గోవిందరావుపేట డీఏవో విజయచంద్ర, తాడ్వాయి డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, మంగపేట ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, కన్నాయిగూడెం మండలానికి డీఆర్‌డీవో ఏపీడీ వెంకటనారాయణ ప్రత్యేకాధికారులుగా కొనసాగనున్నారు. కాగా, వాజేడు, వెంకటాపురం(నూగూరు) మండలాల ఎంపీపీల పదవీ కాలం ఆగస్టు 5 వరకు ఉండనుండగా ఈ రెండు మండలాలకు ఎంపీపీల పాలన కొనసాగనున్నది.

పుస్తక పఠనంతో మంచి భవిష్యత్...

కాటారం, జూలై 5 : విద్యార్థులు పుస్తక పఠనాన్ని దినచర్యలో భాగంగా చేర్చుకోవాలని, అప్పుడే నూతన ఆలోచనలు మంచి భవిష్యత్‌కు బాటలు వేస్తాయని డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌పాఠశాల ఆవరణలో స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం టెన్త్ విద్యార్థులకు డీఎస్పీ చేతుల మీదుగా స్టడీ మెటీ